


# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం | 5 | నవంబర్ | 2023 | పేజీలు : 8






సెంటిమెంట్ దేవాలయంలో

పూజలు చేసిన కేసీఆర్, హరీష్

నామినేషన్ పత్రాల సమర్పణ,

వేద పండితుల ఆశీర్వచనం

భారీగా వచ్చిన గులాబీ దళం



# వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

సిద్దిపేట, నవంబర్ 04, మనం న్యూస్ ప్రతినిధిః కేసీఆర్ ఇష్టదైవం కోనాయిపల్లి వేంకటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలను నిర్వహించి నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద ఉంచారు. అనాదిగా వస్తున్న సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు కోనాయిపల్లి వెంకటేశ్వరుడి పాదాల చెంత నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 1985 నుండి తనకు అచ్చొచ్చిన కోనాయిపల్లి వెంకటేశ్వరుని ఆశీస్సులతో ప్రతీ పనిని నిర్వహిస్తున్న కేసీఆర్ బాటలోనే మంత్రి హరీష్‌రావు సైతం అతి ముఖ్య కార్యక్రమాలను, ముఖ్యంగా ఎన్నికల సమయంలో నామినేషన్ పత్రాలకు పూజలు ఇక్కడి నుండే నిర్వహించడం కొనసాగుతూ వస్తుంది. ఇదే క్రమంలో ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు గాను శనివారం 11:30 గంటల సమయంలో వేంకటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజశ్యామల యాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించిన కేసీఆర్ మరుసటి రోజైన శనివారంనాడు నేరుగా కోనాయిపల్లి వెంకటేశ్వరుని సన్నిధికి చేరుకొని మంత్రి హరీష్‌రావుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 9వ తేదీన కేసీఆర్ మొదటగా గజ్వేల్, తదుపరి కామారెడ్డిలో నామినేషన్ దాఖలు చేయనుండగా మంత్రి హరీష్‌రావు 9వ తేదీన సిద్దిపేటలో నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు.

**భారీ బందోబస్తు**

కోనాయిపల్లి వెంకటేశ్వరుని ఆశీస్సుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన నేపథ్యంలో సిద్దిపేట పోలీస్

మిగతా 2లో..

## సెంటిమెంట్ సరే డేవలప్‌మెంట్ ఏదీ..?

- ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం
- అసెంబ్లీలో హుస్నాబాద్ పేరును మారుమోగిస్తా
- మార్పు కోరే ప్రతి పౌరుడు కదలిరావాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్




5 లో

## దత్తత గ్రామంలో కి.మీ. రోడ్డు వేయడానికి పక్షపాతమా..?

- పాపన్నపేటలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇయ్యలే
- ఒక్కరికీ దళితబంధు ఇయ్యలే
- మాయమాటలు చెప్పి మళ్లీ వస్తారు
- ఈసారి అప్రమత్తంగా ఉండండి
- కాంగ్రెస్‌లోకి సుమారు వేయి మంది చేరిక
- మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌రావు



పాపన్నపేట, నవంబర్ 04, మనం న్యూస్ః దత్తత తీసుకున్న పాపన్నపేట గ్రామంలో ఒక కిలోమీటర్ రోడ్డు వేయడానికి ఎందుకంత పక్షపాతం అని ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డిని రోహిత్‌రావు ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాపన్నపేట మండల ప్రజలు మైనంపల్లి రోహిత్‌కు బ్రహ్మరథం పడుతున్నారు. శనివారం పాపన్నపేట మండల పరిధిలోని పొడిచిన్‌పల్లి తాండ, కొత్తపల్లి, పాపన్నపేట, నార్సింగి, బాచారం, చిత్రియాల్ తాండ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి పాపన్నపేటను

మిగతా 2లో..

# వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు









మొదటి పేజీ తరువాయి..

కమీషనర్ శ్వేత ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లోకి ఎవరూ రాకుండా ఉండేందుకు చుట్టూ బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. కోనాయిపల్లి గ్రామస్తులు, సిద్దిపేట నుండి వచ్చిన ముఖ్యులను మాత్రమే చుట్టూ బారికేడ్ల వెనుక వైపుకు అనుమతించారు.

**కేసీఆర్ అభివాదం**

నామినేషన్ పత్రాల ప్రత్యేక పూజల కోసం వెంకటేశ్వర సన్నిధికి చేరుకున్న కేసీఆర్‌కు నియోజకవర్గంలోని పార్టీ ముఖ్యులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. కేసీఆర్ తన కాన్వాయ్ నుండి దిగి దిగగానే హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ నినదించగా వారికి అభివాదం చేస్తూ కేసీఆర్ ముందుకు కదిలారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి వీర తిలకం దిద్ది స్వాగతం పలికారు. నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజల కోసం రంగధాంపల్లి మీదుగా కోనాయిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు పట్టణ 3వ వార్డు కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. లాంగ్ లీవ్ కేసీఆర్.. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ... ముద్రించిన బ్యానర్లను చేత పట్టి గులాబీ పూలతో ఘన స్వాగతం పలికారు.

## బిఆర్ఎస్ బీజేపి నాయకుల మాటలు నమ్మవద్దు

### -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, నవంబర్ 04, మనం న్యూస్ః మాయమాటలు చెప్పి బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్, బీజేపి పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొగుట మండలంలోని చందాపూప్, జప్తిలింగారెడ్డిపల్లి, లింగాపూర్, వెంకట్రావుపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచరణసాధ్యంకాని హామీలను ఇచ్చిన బిఆర్ఎ పార్టీ రుణమాఫీ ఇంకా చేయలేదని, రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామని ఇవ్వలేదని, దళితబంధు, బిసిబంధు పేరు చెప్పి లబ్దిదారులకు ఎన్నో ఆశలు రేపారని, తొగుట మండలంలో ఎంత మందికి అందించారో సమాధానం చెప్పాలన్నారు. ఉప ఎన్నికల్లో గెలిస్తే ఇంటికో రెండు ఎడ్లు, నిరుద్యోగ భృతి, మల్లన్న సాగర్‌లో భూములు కోల్పోయిన రైతులకు సిద్దిపేట, గజ్వేల్‌తో సమానంగా రూ.16 లక్షల పరిహారం ఇప్పిస్తానని చెప్పిన రగునందన్‌రావు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుతారని ప్రశ్నించారు. బీజేపి, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. నేడు పవర్ ప్రాజెక్టు పేరుతో మండలంలో మరిన్ని గ్రామాల భూములు తీసుకోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని, రైతుల భూములు కాపాడే బాధ్యత తాను తీసుకుంటానని మాటిచ్చారు. మండలానికి బస్ సౌకర్యం కల్పించి కూరగాయల బస్‌లను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, కిసాన్‌సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దత్తత గ్రామంలో కి.మీ. రోడ్డు వేయడానికి పక్షపాతమా..?



మొదటి పేజీ తరువాయి..

దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారన్నారు. మంత్రి హరీష్‌రావు వచ్చి శంకుస్థాపన చేసిన పనులు ముందుకు ఎందుకు పోలేదన్నారు. ఒక కిలోమీటర్ రోడ్డు వేయడానికి ఐదు సంవత్సరాలు చాలలేదా అని ప్రశ్నించారు. పాపన్నపేటలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని, మార్కెట్ కాంప్లెక్స్ కూడా పూర్తి కాలేదని, పాపన్న పేట ప్రజలు ఈ ఎన్నికల్లో దిమ్మతిరిగే తీర్పు ఇస్తారన్నారు. దత్తత గ్రామంలో కనీసం ఒక్క డబుల్ బెడ్‌రూమ్ కూడా ఇవ్వలేదని, ఏ ఒక్కరు కూడా దళితబంధు పథకానికి నోచుకోలేదని ఆయన దుయ్యబట్టారు. బిసిబంధు కేవలం కార్యకర్తలకే ఇచ్చారని, అది కూడా ఇద్దరుముగ్గురికి మాత్రమే ఇచ్చి మేమిచ్చాం.... మేమిచ్చాం... అని ప్రచారం చేసుకుంటున్నారన్నారు. బై బై పద్మారెడ్డి అని నినాదాలు చేస్తూ ఆమెను ఇంటికి పరిమితం చేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. రేపో ఎల్లుండో మళ్లీ బూచోడి రూపంలో సిద్దిపేట మంత్రి హరీష్‌రావు వచ్చి మాయమాటలు, తీయని మాటలు చెప్పి ఓట్లు అడుగుతారని, అయినా వారిని నమ్మవద్దన్నారు. పద్మారెడ్డి, హరీష్‌రావు దత్తత తీసుకుంటే పాపన్నపేట 20 సంవత్సరాలు వెనక్కి పోయిందని, మేము మాటలు చెప్పే వాళ్లము కాదని, పని చేసి చూపించే వాళ్లమని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే పాపన్నపేటను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలు ప్రజలకు వరమన్నారు. అధికారంలోకి వచ్చాక అన్ని హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కొత్తపల్లిలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పాపన్నపేట అంటే రాజకీయ చైతన్యం కలిగిన మండలం అని, ఎన్నికలతో పాపన్నపేట మండలం సత్తా తెలియాలని, పాపన్నపేట మండల నాయకుల తీరు అర్థం కాదని పదే పదే ప్రస్తావించే దేవేందర్‌రెడ్డికి పాపన్నపేట నాయకులు తడాఖా చూపిద్దామన్నారు. మండల సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ పద్మాదేవేందర్‌రెడ్డికి పాపన్నపేట గ్రామం అత్యధిక మెజార్టీ ఇచ్చిందని, దత్తత తీసుకున్న పాపన్నపేట గ్రామాన్ని నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధి చేయలేదని ఆగ్రహించారు. బాచారం తదితర గ్రామాలలో మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మాజీ జెడ్పీటిసి మల్లప్ప, యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ గౌడ్, పాపన్నపేట ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, నాయకులు శ్రీకాంతప్ప, శ్రీకాంత్‌రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్‌లు పార్శనర్సింలు, వెంకటేశ్వర్‌రెడ్డి, నిరలాక్షప్ప, గణేష్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**-బీజేపి, బిఆర్ఎస్ నుండి భారీగా చేరికలు**

మండల పరిధిలోని పొడిచన్‌పల్లి తండా, కొత్తపల్లి, పాపన్నపేట, నార్సింగి, బాచారం, చిత్రియాల్ తాండ తదితర గ్రామాల నుంచి సుమారు వేయి మంది బీజేపి, బిఆర్ఎస్ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అభ్యర్థి రోహిత్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు.



# బిఎస్‌పి పార్టీతోనే బిసిలకు న్యాయం

## దుబ్బాక బిఎస్‌పి పార్టీ అభ్యర్థిగా సల్కం మల్లేశం యాదవ్
## రేకులకుంట మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు



దుబ్బాక టౌన్, నవంబర్ 04, మనం న్యూస్‌: బిసిలకు న్యాయం జరగాలంటే అది బహుజన సమాజ్‌వాది పార్టీతోనే సాధ్యమని, ఏ పార్టీలు కూడా బిసిల సంక్షేమం కోసం కృషి చేయలేదని బిసిలకు సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక పార్టీ బిఎస్‌పి అని బహుజన సమాజ్ వాది పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి సల్కం మల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని రేకులకుంట మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి బిఎస్‌పి అధినేత ఆర్‌ఎస్ ప్రవీన్‌కుమార్ దుబ్బాక అభ్యర్థిగా బి ఫామ్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమ పార్టీ నినాదమే బిసిల సంక్షేమం కోసమని, రాష్ట్రంలో 80 పైగా సీట్లను బిసిలకే కేటాయించడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే దుబ్బాక టికెట్‌ను తనకు కేటాయించారన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో గతంలో రెడ్డిలు, రావులే అధికారం చేపట్టారని, బిసిలకు ఏ పార్టీ కూడా టికెట్ కేటాయించలేదన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా బిసి ఎస్సీ ఎస్టీ సోదరులు బిఎస్పీ అభ్యర్థినైన తనకే ఓటేసి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో రేపటి నుండి అన్ని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తామన్నారు. బిఎస్‌పి పార్టీ అయిన ఏనుగు గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడు జింక సంజీవ్, ఉపాధ్యక్షుడు జీడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌తోనే అభివృద్ధి

## ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



ములుగు, నవంబర్ 04, మనం న్యూస్‌: దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్‌లు అన్నారు. శనివారం రోజున మండల కేంద్రమైన అధ్యాయపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని, నియోజకవర్గం గతంలో ఏనాడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలని సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే బిఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, ఎంపిపి లావణ్య అంజన్ గౌడ్, జెడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, ఏఎంసి వైస్ ఛైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎంపిటిసి లింగారెడ్డి, హరిబాబు, రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, మహదేవుని శ్రీనివాస్ గౌడ్, బాపురెడ్డి, సర్పంచ్ రామచంద్రంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక అసెంబ్లీకి నామినేషన్‌ల పర్వం షురూ

## రెండవ రోజు మూడు నామినేషన్‌ల దాఖలు
## ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్



దుబ్బాక టౌన్, నవంబర్ 04, మనం న్యూస్‌: దుబ్బాక శాసనసభ స్థానానికి త్వరలో జరగబోయే ఎన్నికలకు గాను శుక్రవారం నుండే నామినేషన్‌ల ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైనప్పటికీ శుక్రవారం ఏ ఒక్క అభ్యర్థి కూడా దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయలేదు. కాగా రెండవ రోజైన శనివారంనాడు బీజేపి పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు తరుపున బీజేపి అసెంబ్లీ కన్వీనర్ ఎస్.ఎన్.చారి మొదటి సెట్‌ను దాఖలు చేయగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నేరుగా తానే తన మొదటి నామినేషన్, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న గొంది భుజంగంలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్‌కు తమ నామినేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ దుబ్బాక శాసనసభ స్థానానికి నామినేషన్ వేసే అభ్యర్థులు సమయానుకూలంగా, ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటిస్తూ నామినేషన్ దాఖలు చేయాలని ఆమె సూచించారు.

# రామచంద్రాపురంలో బిఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు



కొండపాక, నవంబర్ 04, మనం న్యూస్‌: కుకునూరుపల్లి మండలం రామచంద్రాపురం గ్రామ బిఆర్ఎస్ బూత్ కమిటీని బిసి జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య అధ్యక్షతన సర్పంచ్ రెడ్డమైన కనకయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కరుణాకర్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కందూరి ఐలయ్య మాట్లాడుతూ మూడవసారి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఇందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను నిలుపుదామని, గజ్వేల్ నుండి కేసీఆర్‌కు భారీ మెజార్టీ అందిద్దామని పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్‌లోకి పెరుగుతున్న వలసల వరద

## మానకొండూరులో బిఆర్ఎస్‌కు గడ్డు కాలమే
## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

బెజ్జంకి, నవంబర్ 04, మనం న్యూస్‌: తొమ్మిదిన్నరేళ్లుగా బిఆర్ఎస్ అవినీతి, నిరంకుశ పాలనతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయే అని మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వార్డు సభ్యులు లింగాల శ్రీనివాస్, బొనగాం రమేష్‌తోపాటు బిఎస్‌పి నాయకులు తదితరుఉ గుండారం గ్రామం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుండారం, బెజ్జంకి, దాచారం గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిఎస్‌పి, బీజేపి పార్టీల నుండి బిఎస్‌పి మండల జనరల్ సెక్రటరీ, వార్డు మెంబర్ లింగాల శ్రీనివాస్, నల్లూరి నరేష్, గుండారం గ్రామ మున్నూరు కాపు సంఘం మాజీ వైస్ ప్రెసిడెంట్ సూరం తిరుపతి, పత్రి వెంకటేష్, బేడ బుడగ జంగం, జట్టు బాబు, వార్డు మెంబర్ బొనగం రమేష్, పొట్టపల్లి ప్రభాకర్, బక్కోళ్ల రాజలింగం, లింగాల సారయ్య, బోనగిరి నరసయ్య, లింగాల ప్రశాంత్, సోమని సుమంత్, జుట్టు మధు, శంకర్, భువనగిరి చిన్నదుర్గయ్య, కల్లూరి శ్రీను, మాతంగి ఎల్లయ్య, మంద సంతోష్‌లు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూరు నియోజవకర్గంలో బిఆర్ఎస్‌కు గడ్డుకాలం ప్రారంభమైందని, కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు పెరుగుతున్నాయన్నారు. త్వరలో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అవడం ఖాయమని, మానకొండూరులో వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కాపాడుకోవడానికే ప్రతిపక్షాల ఉరుకులాట

## ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దు
## పలు గ్రామాల్లో బిఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



మిరుదొడ్డి, నవంబర్ 04, మనం న్యూస్‌: బీజేపి, కాంగ్రెస్ నాయకులు వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజాక్షేత్రంలో తిరుగుతున్నారని మిరుదొడ్డి మండల టీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని లక్ష్మీనగరం, ఆరెపల్లి, ధర్మారం గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు.ప్రతిపక్ష పార్టీల నాయకులు కేవలం వారి రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ప్రజలకు మాయమాటలు చెప్తూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దుబ్బాక నియోజకవర్గాన్ని సిద్దిపేట, గజ్వేల్ తరహాల్లో అభివృద్ధిపరుచుకోవాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, ఎంపిపి గజ్జల సాయిలు, పిఎసిఎస్ ఛైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, సర్పంచ్‌లు సత్యనారాయణ, పుష్ప బాగులు, ఎంపిటిసిలు శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నంట బాపురెడ్డి, లింగం, ఐలయ్య, భూపతిగౌడ్, తీపిరెడ్డి దుర్గారెడ్డి, దుర్గారెడ్డితోపాటు గ్రామ తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెంటిమెంట్ సరే డేవలప్‌మెంట్ ఏదీ..?

హుస్నాబాద్,నవంబర్ 4,(మనం న్యూస్)ః సెంటిమెంట్‌కు హుస్నాబాద్ సరే..మరీ డేవలప్‌మెంట్‌కు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ ఎందుకంటూ కరీంనగర్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రశ్నించారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో శనివారం ఆయన విజయభేరి యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవేర్చబోయే హామీలను, ఆరు గ్యారంటి కార్డు పథకాలను గడప గడపకు తిరుగుతూ ఆయన ప్రజలకు వివరించారు. ఆనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక అన్నారు. రైతులు



వ్యవసాయం చేసుకునేందుకు ఈ ప్రాంత రైతులకు సాగునీరు, త్రాగునీరు కోసం కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసి 70 శాతం పనులు పూర్తి చేసామని ఆయన స్పష్టం చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కుర్చీ వేసుకుని కడతా ఏవడు అడ్డం వస్తాడో చూస్తా అంటూ ప్రగల్భాలు పలికి పది సంవత్సరాలు అవుతున్న ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ కూడా ఇవ్వకపోతే ఇక్కడి శాసనసభ్యుడిని అసమర్థుడు అనకపోతే ఇంకేమి అంటారన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ.2500 ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.500 కే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తామని, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ఆయన తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, యువవికాసం పథకాల గురించి ఆయన వివరించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల సాయం అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. వృద్ధులకు రూ.4 వేలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్లనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎంపీగా నన్ను గెలిపిస్తే పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడనన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ పేరును అసెంబ్లీలో మారుమోగించేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మార్పును కోరే ప్రతి పౌరుడు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆలోచించే పౌరుడు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డిసిసి కార్యదర్శి చిత్తారి రవి, హుస్నాబాద్ మండల



అధ్యక్షుడు బంక చందు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్‌లు వల్లపు రాజు, పున్న లావణ్య, భూక్య సరోజన, అక్కనపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, ప్రొ.వీరన్న నాయక్, అక్కు శ్రీనివాస్, పున్న సది, బూరుగు కిష్టస్వామి, బొంగోని శ్రీనివాస్, వెన్న రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భీక్య నాయక్, మహిళా నాయకురాలులు పచ్చిమట్ల రాధ, రమాదేవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.

# తుక్కాపూర్ హామీలు మరిచిన ఎంపి, ఎమ్మెల్యే

**-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ**

**-తుక్కాపూర్ గ్రామంలో చెరుకు విజయలక్ష్మి ప్రచారం**

తొగుట, నవంబర్ 04, మనం న్యూస్ః మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు సిద్దిపేట గజ్వేల్ మాదిరిగా నష్టపరిహారం ఇప్పిస్తానని అదనపు టిఎంసి కాలువ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు 250 గజాల స్థలం, డబుల్ ఇండ్లు ఇప్పిస్తామని రైతులను ఒప్పించిన ఎమ్మెల్యే రఘునందన్, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలు ఇచ్చిన హామీలు మరిచి తుక్కాపూర్ గ్రామస్తులను మోసం చేశారని ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ అన్నారు. శనివారం తుక్కాపూర్‌లో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తల్లి చెరుకు విజయలక్ష్మి కామిండ్ల దేవుడి గుడి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో తుక్కాపూర్





గ్రామ రైతుల భూములు పెద్ద మొత్తంలో కోల్పోయారని, గ్రామస్తులు ఇబ్బందులు పరిష్కరిస్తామని బిఆర్ఎస్ ఎన్నోమార్లు ప్రకటించిందన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు అదనపు టిఎంసి కాలువ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు 250 గజాల స్థలంతోపాటు డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తానని చెప్పి నేటికీ మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. తుక్కాపూర్ గ్రామంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ప్యాకేజీ ఇస్తామని అనగానే పాలాభిషేకాలు చేసిన గ్రామ బిఆర్ఎస్ నాయకులు అవి నెరవేర్చకుండా ఏ విధంగా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలు బిఆర్ఎస్, బీజేపి మాటలు నమ్మవద్దని, తుక్కాపూర్ గ్రామ ప్రజలు చేతి గుర్తుకు ఓటేసి చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షులు బర్రెంకల స్వామి ముదిరాజ్, బూత్ అధ్యక్షులు దూలం నర్సాగౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు చిక్కుడు గోపాల్, ఎస్సీ సెల్ గ్రామాధ్యక్షులు బొంబాయి వెంకట్, ప్రధాన కార్యదర్శి చిక్కుడు దుర్గయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# హరీష్‌రావు వెంటే మేమంతా

## ప్రశాంత్‌నగర్ రెడ్డి సంఘం ఏకగ్రీవ తీర్మానం

సిద్దిపేట రూరల్, నవంబర్ 04, మనం న్యూస్ః సిద్దిపేట అభివృద్ధిలో భాగస్వామ్యమవుతూ కంటికి రెప్పలా ప్రజలను కాపాడుకుంటున్న మంత్రి హరీష్‌రావు వెంటే మేమున్నామంటూ, మా ఓట్లన్నీ తనకే అంటూ ప్రశాంత్‌నగర్‌కు చెందిన రెడ్డి సంక్షేమ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం మంత్రి హరీష్‌రావు సమక్షంలో ఏకగ్రీవ తీర్మాణాన్ని అందజేశారు. సిద్దిపేట మరింత అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా మంత్రి హరీష్‌రావుతోనే సాధ్యమవుతుందని, ఈ ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో గెలిచేందుకు మా మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు భగవాన్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులు రాజిరెడ్డి, మల్లారెడ్డి, పిఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

సిద్దిపేట అర్బన్, నవంబర్ 04, మనం న్యూస్ః సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ గెలుపు కోసం సమిష్టి కృషితో గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు వివరించి గెలిపిద్దామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ తెలిపారు. శనివారం సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభిమానులు, నాయకులు కార్యకర్తలున్నారని, అందరూ కలిసికట్టుగా పని చేసి విజయాన్ని తీసుకువద్దామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని ప్రజలకు వివరించాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశాన్నిస్తే సిద్దిపేట మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ, మహిళా అద్యక్షురాలు ముద్దం లక్ష్మి, మార్క సతీష్ గౌడ్, కలీ మొద్దీన్, షాబొద్దీన్, గయజొద్దీన్, వాహబ్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



# కేఏటిలో సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు



సిద్దిపేట అర్బన్, నవంబర్ 04, మనం న్యూస్ః ఒలంపియాడ్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 96 మంది విద్యార్థులు మొదటి స్థాయిలో ఉత్తీర్ణత సాధించి రెండవ స్థాయికి అర్హత సాధించడం జరిగిందని శ్రీచైతన్య సిబిఎస్ఈ బ్రాంచ్ ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డిజియం లక్ష్మణ్‌రావు, ఆర్ఐ రాజు, కో ఆర్డినేటర్ నాయుడు, అకాడమీ డీన్ రాజేంద్రప్రసాద్, సి బ్యాంచ్ ఇంచార్జ్ అశోక్ అభినందించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి

### ఎన్నికల వ్యయ పరిశీలకులు వెంకటేష్‌బాబు



సిద్ధిపేట, నవంబర్ 04, మనం న్యూస్ః ప్రశాంత వాతావరణంలో ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికలు జరిగేటట్టు చూడాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు వెంకటేష్‌బాబు అన్నారు. శనివారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎన్నికలకు సంబంధించిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్, వీడియో సర్వైలెన్స్ టీమ్, వీడియో, వ్యూయింగ్, అకౌంటింగ్ టీమ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని టీమ్‌లు మన్వయంతో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిద్ధిపేట అర్బన్ తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు నామినేషన్‌లు ప్రారంభం

సిద్ధిపేట, నవంబర్ 04, మనం న్యూస్ ప్రతినిధిః సిద్ధిపేట నియోజకవర్గంలో ఎన్నికల బరిలో నిలిచేందుకు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు శనివారం ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్‌లు దాఖలు చేశారు. పట్టణానికి చెందిన పైసా రామకృష్ణ, చిన్నకోడూరు మండలం కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన పిల్లి సాయికుమార్‌లు నామినేషన్‌లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు.

## కుటుంబ పాలనకు చరమగీతం పాడుతాం

### తూర్పు జయరెడ్డి



కొండాపూర్, నవంబర్ 04, మనం న్యూస్ః సంగారెడ్డి గడ్డపై కుటుంబ పాలనకు చరమ గీతం పాడుతామని తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాష్‌రెడ్డి కూతురు జయరెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో వివరిస్తూ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను నమోదు చేస్తుందన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలతో బిఆర్ఎస్‌కు భయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను బిఆర్ఎస్ పార్టీ కాపీ కొట్టిందని ఎద్దేవా చేశారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేద వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు దళితబంధు ఇస్తామన చెప్పి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అర్హులైన వారికి మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ. 2500లు, పేద కుటుంబానికి రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌తోపాటు పలు పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభు, ఎంపిపి మనోజ్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, సదాశివపేట ఏఎంసి చైర్మన్ కృప కుమార్, కొండాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక ఎమ్మెల్యేగా ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి

### -చర్చిలో పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనలు

### -బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

దౌల్తాబాద్, నవంబర్ 04, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కోనాయిపల్లి, గోవిందాపూర్ గ్రామాల్లో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగిన విషయం అందరికీ తెలుసని, నేడు ఆయనకు మనమంతా మద్ధతుగా ప్రచారం చేయడం జరుగుతుందని, పదిరోజులు ప్రభాకర్‌రెడ్డి ప్రచారంలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో





గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు రహీమొద్దీన్, వైస్ ఎంపిపి అల్లి శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు చిత్తారి గౌడ్, మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ చంద్రం, కో ఆపరేటివ్ డైరెక్టర్ నాగరాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**-పాస్టర్ల ప్రార్థనలు**

మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి మీద జరిగిన హత్యాయత్నాన్ని నియోజకవర్గ పాస్టర్లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు చర్చిలో ప్రార్థనలు నిర్వహించి ఎంపిత్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అదేవిధంగా మండల పరిధిలోని హైమద్‌నగర్, ముబారస్‌పూర్, సూరంపల్లి, ముత్యంపేట, లింగరాజ్‌పల్లి, షేర్‌పల్లి బందారం, తిరుమలాపూర్ గ్రామం నుండి వికలాంగుల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివంధీ నర్సింలు సుడిగాలి పర్యటన చేసి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.

## బిఆర్ఎస్ విజయానికి సంపూర్ణ సహకారం

### చిన్న తరహా పరిశ్రమల సమాఖ్య తీర్మానం



పటాన్‌చెరు, నవంబర్ 04, మనం న్యూస్ః పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చిన్న తరహా పరిశ్రమల సమాఖ్య ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మిక రంగం నుండి వచ్చిన తాను కార్మికుల సమస్యలు, పరిశ్రమల యజమాన్యాలు ఎదుర్కొనే సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రధానంగా పటా



న్‌చెరు నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమలపై ఆధారపడి వేలాదిమంది కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ పారిశ్రామిక వరంగల్ పపై ప్రత్యేక దృష్టి పెట్టి వేల కోట్ల నిధులు అందించడంతోపాటు సులభతర అనుమతులు ప్రారంభించారన్నారు. దీని మూలంగా పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు చిన్న తరహా పరిశ్రమల సమాఖ్య ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్ధతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్, కురుమ శ్రీదర్‌చారి, ప్రతినిధులు పాల్గొన్నారు.



## సంగారెడ్డిపై గులాబీ జెండా ఎగురవేస్తాం

### చింత సాయినాథ్ యువసైన్యం

సదాశివపేట, నవంబర్ 04, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింత ప్రభాకర్ ఇంటి వద్ద నుండి చింత సాయినాథ్ యువసైన్యం సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో కార్యకర్తలతో పాదయాత్రగా బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఊపి మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ అధికారంలో లేకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే అభివృద్ధి ఫలాలు గడప గడపకు అందించారన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశాడన్నా. సంగారెడ్డిలో ప్రభాకర్ గెలుపు ఖాయమైందని, కాని అధిక మెజార్టీ సాధించాలని, ఇందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పాదయాత్రలో చింత సాయినాథ్ యువసైన్యం గురు, నరేందర్‌రెడ్డి, సురేష్ చంద్రారెడ్డి, అశ్విన్, రాజ్‌కుమార్, నరోత్తంరెడ్డి, నరేష్, సుబాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొండాపూర్ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



కొండాపూర్, నవంబర్ 04, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ గ్రామానికి సంబంధించిన ముఖ్య కార్యకర్తలు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరి సమక్షంలో సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్, గ్రామాధ్యక్షులు, కొండాపూర్ తెరాస నాయకుల సమక్షంలో నవంబర్ 30వ తేదీన జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రేపటి నుండి గ్రామంలో ప్రచారానికి సంబంధించిన అంశం మీద ఓటరు మహాశయులతో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంఓఏమ పథకాల గురించి, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలన్నారు.ప్రజలకు చేరదీసి గెలిచే విధంగా కార్యాచరణ పునరుద్ధరణ అయ్యేవిధంగా చర్చించారు. సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన జయప్రకాష్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా అభివృద్ధి చేయకుండా దూరంగా ఉంటూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్ లింగంపల్లి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విటల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

**-చింతా ప్రభాకర్**

**-జోరుగా బిఆర్ఎస్ ప్రచారం**

సదాశివపేట, నవంబర్ 04, మనం న్యూస్ః బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. చింతా ప్రభాకర్‌కు వివిధ గ్రామాల ప్రజలు పూల వర్షంతో డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. నాగులపల్లి, కోనాపూర్, ఆరూరు, మిలిగిరిపేట్‌లలో ప్రభాకర్ పర్యటించి మాట్లాడుతూ సీఎం





కేసీఆర్ బిఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి తనకు ఓటు వేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,కావున ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు ఆత్మకూరు నగేష్, మండల అధ్యక్షులుఉ పెద్దగొల్ల ఆంజనేయులు, ఎంపిపి యాదమ్మ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర విభాగాల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

**జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్**



సంగారెడ్డి, నవంబర్ 04, మనం న్యూస్ః ఎన్నికల కమీషన్ అత్యవసర సేవల విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ ఒక ప్రకటనలో తలెఇపారు. అత్యవసర సేవలో ఉండే ఆయా శాఖల వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. వారు సంబంధిత నోడల్ అధికారికి లేదా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి పూఇర్త వివరాల్లో నింపిన ఫారం - 12 డిని ఇవ్వాలని సూచించారు. ఆ దరఖాస్తులను నోడల్ అధికారి పరిశీలించి ధృవీకరించిన తర్వాత వాటిని సంబంధిత రిటర్నింగ్ అధికారి ఈనెల 7వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్‌లో మూడు రోజుల్లో నిర్ధారించిన సమయంలో వారికి అనుకూలమైన రోజు ఓటు వేయాల్సి ఉంటుందన్నారు.

## విధులు సక్రమంగా నిర్వర్తించాలి

**సిబ్బందితో జిల్లా ఎస్పీ ముఖాముఖి**



సంగారెడ్డి, నవంబర్ 04, మనం న్యూస్ః ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. శనివారం ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ , డిసిఆర్‌బి, ఐటి సెల్, పోలీస్ కంట్రోల్ రూమ్ తోపాటు తదితరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని, ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తిస్తూ పని పెండింగ్ లేకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చూపించరాదని, వివిధ పోలీస్ స్టేషన్‌లలో సిబ్బంది విధ నిర్వహణలో సుదూర ప్రాంతాల్లో ఉంటారని, వారికి ఎలాంటి బిల్లులు, ఇంక్రిమెంట్‌లు వంటివి వర్క పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఎలాంటి సమాచారం అడిగినా వెంటనే అందించే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు కంప్యూటర్‌పై పట్టు సాధించి టైపింగ్‌లో నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్యాణి, రమేష్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మున్సిపల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా ముత్తి శశికుమార్



దుబ్బాక, నవంబర్ 04, మనం న్యూస్ః దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా ముత్తి శశికుమార్, జనరల్ సెక్రటరీగా డప్పు రాం ప్రసాద్‌లు నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం రోజున పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వారికి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తమ శాయ శక్తులా కృషి చేస్తామన్నారు. ఈసారి ఎన్నికల్లో చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమన్నా. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్తారిగల్ల మల్లేశం, మున్సిపల్ అధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి, ఆర్గనైజింగ్స ఎక్రటరీ బాస మధు, 9వ వార్డు అధ్యక్షులు తుపాకి స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ఎన్నికల బరిలో ప్రజా సంఘాల ఉమ్మడి అభ్యర్థి

సిద్దిపేట, నవంబర్ 04, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేళ్ల పాటు పాలించిన బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిందని ప్రజా సంఘాల నాయకులు సత్తయ్య, శంకర్, శ్రీకాంత్, కుమార్‌లు అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులను, ప్రజలను, నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడితే ఉపాధి కల్పన జరుగుతుందని మోసపూరిత వాగ్దానాలతో నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేయడకుండా ఎంతో మంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యారన్నారు. సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకోవడమే తప్ప గ్రామాల్లో ఇంత వరకు అభివృద్ధి జరగలేదన్నారు. ప్రాజెక్టులు, రైల్వేలైన్‌లు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతివనాల పేరుతో దళిత బహుజనుల భూములను తీసుకొని పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమిని ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ఐటి హబ్, మెడికల్ కళాశాలల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారన్నారు. అభివృద్ధి అంటేనే పేద ప్రజల స్థితిగతుల్లో మార్పు రావాలని, ఉపాధి అవకాశాలు దొరకాలని, అంతేతప్ప పెద్దపెద్ద భవనాలు కాదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న



వ్యక్తులపై అమలు చేస్తున్న నిర్బంధాన్ని, నిరుద్యోగులకు జరిగిన మోసాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. రెండు రోజుల్లో తమ ఉమ్మడి అభ్యర్థిని ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వినయ్, రాజ్‌కుమార్, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు శేఖర్, రాములు, మహేష్, యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల చేయూత



దౌల్తాబాద్, నవంబర్ 04, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో ఇటీవల సూదనమైన రవి కుమారుడు మాస్టర్ సుదనమైన అరవింద్ తీవ్ర జ్వరంతో మరణించాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. అదేవిధంగా వారికి అండగా నిలుస్తూ రూ. 11, 150లు అందించారు. అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాకీంట అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్, సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్, ఎంపిటిసి వీరమ్మ మల్లేశం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సంభగ యాదగిరి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ షాదుల్లా, వార్డు మెంబర్ స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ఐలాపూర్‌లో వీడని కుల వివక్ష

అమీన్‌పూర్, నవంబర్ 04, మనం న్యూస్ః అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో బ్యాగరి గంగమ్మ మృతి చెందింది. గంగమ్మ భర్తకు దహన సంస్కారాలు చేసిన స్థలంలోనే సమాధి పక్కన గంగమ్మకు అంత్యక్రియలు చేసేందుకు కుటుంబ సభ్యులు పూనుకున్నారు. ఈ క్రమంలోనే గంగమ్మ పార్థివదేహానికి అంత్యక్రియలు చేపట్టేందుకు వెళ్తుండగా గ్రామంలోని ఓ వర్గం వారు తమ వ్యవసాయ పొలాల నుండి వెళ్లడానికి వీలు లేదంటూ భీష్మించుకు కూర్చున్నారు. ఎప్పుడూ వెళ్లే దారిని వారు దున్ని పంట పెట్టడంతో అక్కడికి వెళ్లడానికి వీలు లేకపోవడంతో తమ పొలంలో నుండి వెళ్తున్నామని ప్రాధేయపడినా వినిపించుకోకుండా కర్కష మనస్సుతో అడ్డుపడ్డారు. వారి పొలాల నుండి పాడెను తీసుకువెళ్తే బాగుండదని హెచ్చరించారు. చేసేదేమీ లేదక కుటుంబీకులు పక్కనే ఉన్న ఏకైక మార్గమైన చెరువులోంచి నీటి మధ్యన కాళ్లకు ముళ్లు గుచ్చుకున్నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని అంత్యక్రియలు పూర్తి చేశారు. టెక్నాలజీ వైపు వెళ్తున్న నేటి సమాంలో ఇంత అంటరానితనమా... చనిపోయిన తన నాయినమ్మ మృతదేహానికి అంత్యక్రియలకు గ్రామంలోని ఓ వర్గం వారు అడ్డు పడడం చూస్తుంటే సిగ్గుచేటుగా ఉందని గంగమ్మ మనుమడు ఆవేదన చెందుతున్నాడు. ఒక మనిషి చనిపోతే పదిమంది వచ్చి పాడె మోస్తారు కానీ మా గ్రామంలో అదే పదిమంది అడ్డుపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇలాంటి ఘటనలు మరెవరికీ పునరావృతం కాకుండా చూడాలని ప్రాధేయపడ్డారు.

# బిఆర్ఎస్‌కు మూకుమ్మడిగా వార్డు మెంబర్ల బై ... బై...

### -కారు నుండి కమలానికి హై.... హై..

### -ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరిక



దుబ్బాక, నవంబర్ 04, మనం న్యూస్ః దుబ్బాక మండలంలో బిఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది. దుబ్బాక మండల పరిధిలోని గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు మూకుమ్మడిగా ఒకేసారి కారుకు బై... బై చెప్పి, కమలానికి హై.. హై... అంటూ బీజేపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా బీజేపిలోకి ఆహ్వానించారు. గంభీర్‌పూర్‌కు చెందిన 1వ వార్డుమెంబర్ దోర్నాల పుష్ప రాకేష 3వ వార్డు సభ్యులు మ్యాదరి స్వామి, 4వ వార్డు మెంబర్ మ్యాదరి బాబు, 5వ వార్డు మెంబర్ పరశురాములు, 9వ వార్డు మెంబర్ సద్ది రజిత రాజిరెడ్డిలు బీజేపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ప్రజాప్రతినిధులకు కనీస గుర్తింపు లేదని, ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన తమకు సేవ చేసే అవకాశం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాలంటే అది బీజేపితోనే సాధ్యమని, ముఖ్యంగా దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు నేతృత్వంలో ప్రజా సేవ చేయడానికి సరైన అవకాశం దక్కుతుందని భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపి పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షమే అని, బీజేపిలో నాయకులు, కార్యకర్తలు అంతా సమానమే అన్నారు. పార్టీలో చేరిన వారికి కొత్త, పాత తేడా లేకుండా అందరినీ సమానంగా చూడడం జరుగుతుందని, ఈసారి ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై మరోసారి కాషాయ జెండా ఎగురవేసి అభివృద్ధికి ఆదర్శంగా దుబ్బాక నియోజకవర్గాన్ని నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు.



**-తొగుట మండలం నుండి ..**

దుబ్బాక మండలం గంభీర్‌పూర్ గ్రామంతో పాటు తొగుట మండలం చందాపూర్ గ్రామ వార్డు సభ్యులైన పడాల సునీత కుమార్ పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, ఈసారి దుబ్బాకలో కాషాయ జెండా ఎగురవేసి బీజేపి సత్తా చాటాలని, దుబ్బాకను సిద్దిపేట, గజ్వేల్ తరహాలో అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

## కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు

### బీజేవైయం మండల అధ్యక్షులు గుర్రం శ్రీధర్



గజ్వేల్, నవంబర్ 04, మనం న్యూస్ః గజ్వేల్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ శుక్రవారం నిర్వహించిన రోడ్డు షోలో భాగంగా జగదేవ్‌పూర్ మండల పరిలోని బీజేపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని బీజేవైయం మండల అధ్యక్షులు గుర్రం శ్రీధర్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మార్పు మొదలైందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో నిధులు నియామకాలు ఉద్యోగాల పేరుతో సకల జనుల సమ్మె చేపట్టి రాష్ట్రం సాధించుకుంటే నేడు గడీల పాలనకు బంద్ అయిపోయి కుటుంబ పాలనకు చిక్కిందని, ఇకపై కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో ఓటుతో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను కమలం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతోపాటు కార్యక్రమంలో విజయవంతం చేసేందుకు భాగస్వాములైన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

### -నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### -దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ



దుబ్బాక, నవంబర్ 04, మనం న్యూస్ః ఈనెల 30న జరిగే ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ తెలిపారు. శనివారం రోజున సిపి శ్వేత ఆదేశాల మేరకు దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని



రఘోత్తంపల్లి, గోసాన్‌పల్లి, ఆకారం, రాజక్కపేట, లచ్చపేటలో సిఐ కృష్ణ, ఎస్ఐ గంగరాజు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని, పోలీస్ బందోబస్తు పెంచడం జరిగిందన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమకు నచ్చిన నాయకుడికి ఓటేసి గెలిపించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాలకు గురి చేయాలని ప్రయత్నించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో ఏ పార్టీ వారు వచ్చినా అడ్డుకోవద్దని, ప్రచారం చేసుకునే హక్కు అందరికీ ఉంటుందన్నారు.



## బిఆర్ఎస్‌కు ప్రజల బ్రహ్మరథం

### కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

జగదేవ్‌పూర్, నవంబర్ 04, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ గ్రామ పంచాయతీ గత పాలకుల్లో అభివృద్ధికి నోచుకోలేదని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో ఎంతగానో అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపిపి బాలేశం గౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున జగదేవ్‌పూర్ గ్రామంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఏ ఇంటికి వెళ్లినా సీఎం కేసీఆర్ నాయకత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని, ప్రతి ఇంటిలో కేసీఆర్ ఒక పెద్దకొడుకులా నిలిచాడన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా గజ్వేల్ అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి కేసీఆర్‌ను హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాచర్ల నరేష్‌తోపాటుతదితరులు పాల్గొన్నారు.



## ప్రాజెక్టుల పగుళ్లతో కేసీఆర్ బండారం బట్టబయలు

### -అవినీతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు జైలుపాలు కాక తప్పదు

### -కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్, నవంబర్ 04, మనం న్యూస్ః మేడిగడ్డ అన్నారం ప్రాజెక్టుల పగుళ్ల అవినీతితో కేసీఆర్ బండారం బట్టబయలైందనిగజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యమ కాలంలో ప్లాస్టిక్ చెప్పులతో తిరిగిన కేసీఆర్ కుటుంబం నేడు వేల కోట్ల సంపద ఎలా కూడబెట్టిందని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టి అందిన చోటల్లా అప్పులు చేసిన కేసీఆర్ విషస్వరూపం బయటపడిందన్నారు. లిక్కర్ కుంభకోణంలో కూతురు కవిత, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో



కేసీఆర్ కుటుంబం జైలపాలు కాక తప్పదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై దర్యాప్తు చేయడంతోపాటు అందులో భాగస్వాములైన వారందరినీ వదిలేది లేదన్నారు. రాష్ట్రంలో బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలను ఇప్పుడు ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. గజ్వేల్ ప్రజల బిక్షతో సీఎం పీఠంపై కూర్చున్న కేసీఆర్ ఇక్కడి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని యాదగిరి, మల్లారెడ్డి, గోపాల్‌రావు, రంగారెడ్డి, రాములు గౌడ్, తోట ముత్యాలు, సందీప్‌రెడ్డి, మోహన్, శ్రీనివాస్‌ఎరడ్డి, సర్దార్ ఖాన్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.